లంటు తప్పులేదు. ధనసంపాదించిన వాడేను నుకు - లంచాలమీద లంచాలువచ్చి పడి పోతున్నాయి పంతులచేతిలో 'ఎంచలేక చంద్రముఖి చేతులు కందిపోతున్నాయి - జడ్జీ పంతులెంతచెప్పితే అంత తిమ్మినిబ్రమ్మిచేయడానికి పంతుల్ నే చెప్పాలి-కొండవీటిసీమ యితనంటె గడ గడ వణకాలి సీమపంతులు పేరుచెప్పితే పులిమేక ఒకరేవునసీరుత్రాగేవి. ఆర్జనలో ఎంత జగిపిపట్టో త్యాగంలో అంత వుదారంగలవాడు మనపంతులు, చంద్రముఖి, సూచిస్వభావము కలది. దైవబ్రాహ్మణభక్తికలది మంచిదక్కని చుక్క. అప్పుడు తినకున్న కంటె కానులు పేరు పంతులవారకు త్యాగం చేసినది. ఇప్పుడు నిలువెల్ల బంగారమై పోయింది ఏడువారాలసొమ్ము తన బంధువులకు యిండ్లుకట్టించింది-దానాలకు ధర్మాలకు మితిలేదు. పంతులుకూడా పరోపకార బుద్ధికలవాడు దైవభక్తి కలవాడు ఇటువచ్చిన సొమ్ము అటుఖర్చైపోతున్నది. బిడ్డలులేరు ఎవరుతిన్న ఈచేత్తోసంపాదించడం ఆచేత్తోఖర్చు పెట్టడం-ప్రతిపూటభోజ్య జగన్నాథం పంతులుగారి సత్రంలు-చెరువులు-బావులకు లెక్కలేదు గుళ్లు గోపరాలు కట్టించడం అంటె పంతులకేం చంద్రముఖికేం చాలాసర్దా-దేశశాలగుళ్ళు కట్టించారు ఉత్సవాలు చేయించారు. ఎంగనివాళ్ళు చంద్రముఖపంతులి పెళ్ళామని అనుకునేవారు. ఇంత అయిశ్వర్యంలో యింత హాహాబాలో వున్నప్పటికి చంద్రముఖికి గర్వమన్నమాటలేదు. బీదలను చూస్తే సంహించలేదు. అడగనివాడేలోపం గాని అడిగితే నాస్తిఅన్నమాటలేదు. పంతులు పెళ్ళాం పేరుకలపెట్టకపోయినా తానుస్వయంగా సొమ్ము పంపి ఆమెపోషణకు తగినయేర్పాటులు చేసేది పిల్లలకైయుద్ధరిని కలపాలనిసాధించి పంతులొప్పుకు కాడు.

ఇట్లుండగా చంద్రముఖి జబ్బుపడి మంచమెక్కినది బ్రతికరని వైద్యులు నిరాశులైనారు. పంతులువచ్చి ఎదటనిలుచుని కళ్ళవెంట నీళ్లు కార్చుచు నీకోరిక చెప్పమన్నాడు-అన్నికోరికలు తీరినవి-దైవసాన్నిధ్యము కావలెను. నాపేరు శాశ్వతంగా దేవాలయములలో యుండాలి. నా మరణానంతరము నాదేహము హీనజాతులనంటనివ్వక బ్రాహ్మణులచే మోయించవలెను.

సరేనన్నాడు-త్వరలోకలసి కొందువన్నాడు. వెంటనే శవానికి ఏడువారములసొమ్ము అలంకరించాడు. మోసుకొనిపోయి దహనంచేసిన బ్రాహ్మణులదే యీసొమ్ముఅన్నాడు. నలుగురు కాదు పదిమంది పండితోత్తములు వేదంచదివిన బ్రాహ్మణులు నడుకంటివాహకులైరి. కరగిన వెండి బంగారమునకై వారే సంచయనంకూడాచేసి జలగడుగల వాళ్లతోను పనిలేకుండా బూడిద సహితం మిగలనివ్వక మూటగట్టుక పోయినారు ఇప్పటికిచంద్రముఖి కొండవీటిలో దేవాలయములలో జగజ్జ్యోతి వెలిగించు బంగారంపూత విగ్రహములై కనుపించుచున్నది.

చంద్రముఖని లంజముండా పతివ్రతయుండురా సానిగాపుట్టింది పతివ్రతయ్యబలింది సానిలలోపతివ్రతలున్నారుసుమండీ.

# కరువులో అధికమాసం

పి. వి. సత్యనారాయణమూర్తి.

బి. యే. డిగ్రీ అనేముష్టిగిన్నె చేతికొచ్చే సరికి పిత్రార్జితం బాపతు అర యకరాల భూమి పైసలయింది. ఇహ వుద్యోగ ప్రయత్నం చేయుటంలో రెండువందలు ఋణము అయినది మొర్రో నాకు పెళ్లి వద్దయ్య అంటే చెట్టంత పిల్లాన్ని అంటగట్టి మరి పరలోకగతుడైనాడు మాతండ్రి ఉప్పూ పులుసు కారం తినే వాళ్లంగదు అందుచేత సంసారము కొంత వృద్ధిపొందింది. ప్రస్థుతం మొకట కనబడేవి బియే డిగ్రీ, భార్యముగ్గురు పిల్లలు, రెండువందల రూపాయలు ఋణం. ఈరోజుల్లో వుద్యోగాలు దొరకటంలేదు, పైయిగా జంజెపోస గాణ్ణి అందుచేత వచ్చెవెలక్కాయ గొంతుకపడ్డట్టుంది.

ఇయాసంసార సాగరంలో నుంచి బయటపడటందెలాగా అనిఆలోచిస్తు న్నాను. అంతట్లో నాసహాధ్యాయి సుందరమువచ్చిభుజంతట్టి

"ఒరేయి బ్రెదర్ నువ్వు మేథమెటిక్స్ గ్రాడ్యుయేట్వుకావు" అన్నాడు.

"అవును యస్" అన్నా ఆతృతతో.

"ఈ వూరుకొత్తగా డిప్యూటీ కలెక్టరు గారొచ్చారు ఆయనకూతురు నెక్స్టు యియ్యర్ ఆంధ్రా మెట్రిక్ పరీక్షకు వెడుతుందట. ఒకట్యూటర్ని చూడమని మామేనమామతో చెప్పేడు అతడు నన్నానయదగ్గరకి పంపిచాడు నాగ్రాడ్యుయేసుఫీ అనగానే ఒకపెద్ద నవ్వునవ్వి Andhra Metriculation అంటే వేళాకోళం అనుకొన్నావా? I want a Mathematic graduate అన్నాడు. అందుచేత నువ్వు వెళ్ళి ట్రయి చేయి

అదృష్టచక్రానికి కదలిక పుట్టిందని అనుకొని సుందరాన్ని థ్యాంకు చేసి వాడికి ఒక కప్పు టీ యిచ్చి గుడ్డలు వేసుకొన్నా. సుమూర్తంలో అడుగుపెట్టే సరికి మంచి శకునమే అయింది. తిన్నగా నేను సుందరం కలెక్టరు గారి యింటికి వెళ్లాం ఆరోజున ఆదివారం అవటంచేత కలెక్టరుగారింట్లో వున్నారు. సుందరం నన్ను intro duee చేశాడు ఆయన నన్ను యెగాదిగాచూచి

" యేమండీ మీకు teaching లోయేమైన expeience వున్నదా? అన్నాడు.

"చిత్తు క్రితం సంవత్సరం Andhra metric Examination కి ఒక స్టూడెంటును కోచప్ చేశానండి. ఆతను యూనివర్సిటీకి మొదటి వాడుగ వచ్చాడండి. అతిడేకాకుండా మరియిద్దరు స్థూలు పైనలు విద్యార్థులుకూడా నాదగ్గిరచదువుకుని ఉత్తీర్ణులయారండి"

"అయితే వారితల్లిదండ్రులు మీకేమయినా testimoniais యిచ్చారా"

"ఇచ్చారండి కావలనంటే రేపు తమరికి చూపిస్తానండి"

ఈవిధంముగా కొంచేముసేపు ఉత్తరప్రత్యుత్తరాలు జరిగేక బేరంలోకి దిగిందికథ చివరకు నాకు ఆయన నెలకు ౨౫ రూపాయలు యివ్వటం నేను రెండుపూటలూ వారియింటికొచ్చి ఆ అమ్మాయికి చదువుచెప్పటం ఇంటికివచ్చి నా అదృష్టాన్ని పొగుడుకుంటూ ఆసాయంత్రం ఆం

నేయు స్వోదుకి పాతికకొబ్బరికాయలుకొట్టినాను.

ట్యూషను చెప్పటం మొదలు పెట్టినాను. ఇంట్లో వంటబ్రాహ్మణుడుండటం చేతనేను చదువు చెప్పేసమయంలో కలెక్టరుగారి భార్య గుమ్మంలో కూర్చునియే గృహలక్ష్మిపత్రిక చదువుకునేది క్రమంగా ఆవిడ నాతో మాట్లాడేది విమల(అమ్మాయి) లెక్కలు చేసుకొనే సమయంలో మెల్లిగా విమల యొక్క దుఃఖపూరితమైన చరిత్రనాతో చెప్పుతూవచ్చేది. పైయివాళ్లు కూడా reforms. అగుట చేత విమల Metric passఅవగానే ఏమ అనగానే rmarriage విమలకు చేసేతలంపులతోకూడ వున్నట్టు తెలిసింది.

నాలుగైయిదు మాసాసములు పోయినతరువాత ఒకరోజు మధ్యాహ్నం tution కి వెళ్లినప్పుడు కలెక్టరు గారిభార్య

"మీరు మాకుచిన్నపనిచేసిపెట్టాలి బంట్రోతు వెధవన్ని పంపుతే నమ్మకంవుండదు. ఈరోజున మాపెద్దమ్మాయి వచ్చింది. ఇక్కడపట్టుచీరలుకొంచెంచవకగా వుంటాయని ఒకపట్టుచీర కొనుపెట్టమనినన్నడిగింది అందుచేత మీరుయెరుగున్న కొట్టులోకివెళ్ళి పాతిక ముప్పైరూపాయల లోపు ఖరీదులుండేవి అయిదు ఆరు రకాలు తెచ్చిపెట్టండి ఏదోవొకటి తీసుకుంటుంది" అంది

"అలాగేలెండి" అని ఆరోజున ఒక అరగంట ముందుగానే ట్యూషను కట్టిపెట్టి యింటికొచ్చాను నేను యింట్లోకివెళ్ళేసరికి పిల్లలగోడవ యెక్కువగా వుంది దీనికి కారణం మావదినగారు—అవిడిప్యూటీతాసీలుదారు భార్య తిరుపతిపోతూ చెల్లిన్ని చూచి చాలాకాలంఅయిందని నలుగురు పిల్లలతోటి దిగింది నేనావిడను చూచి సంతోషాన్ని కనబరస్తూసైకిలుతీసుకొని బజార్లోనికివెళ్లేను ఏమూహూర్తాన్న బయల్దేరేనో కానినేను కొట్టులోకి వెళ్లేసరికి ఆయజమానికొట్లో లేకపోటంచేత ఒకగంట వరకు అక్కడ కూర్చోవలిసొచ్చింది.

కొట్టుయజమానివచ్చి అయిదారు రకాలు పట్టుకొచ్చాడు వాటి ఖరీదు కలెక్టరుగారిభార్యకోరిన ప్రకారమే పాతికా ముప్పైరూయలకుమధ్యగావున్నాయి ఆచీరలు తీసుకునిబయల్దేరబోతూంటె సైకిలుట్యూబు burist అయిపోయింది. అది అది బాగుచేయించుకొనేసరికి చీకటిపడింది. సైకిలు లైటులేకపోవటంవల్ల తిన్నగా యింటికి వచ్చాను ఆచీరలు చూడటంతోటే మాగృహిణి అపరమితఆనందము పొందింది.

"ఇంకామామూలు చీరెలుపట్టుకొస్తారనుకొన్నాను పట్టువేతెచ్చారా? అంది కొంచెంవిసుగావుండుటచేత అరిమార్కు నేనుసరిగా వినిపించుకోలేదు

వేసవికాలంఅవడంచేత భోజనం చెయ్యగానే అరుగుబయట మడతమంచముచేసుకొని నిద్రపోయాను. అప్పచెల్లెళ్లుయెప్పుడు వచ్చి అరుగుమీద పడుకున్నారోనాకు తెలియదు

మర్నాడుదయాన్ని అయిదుగంటలకే నాకు మెలుకూవచ్చింది ఇంటిముందర బండీఅగింది ఈ కరువురోజులల్లో యింటికొచ్చిన బంధువులు యింతత్వరలో వెళ్లిపోతున్నారంటు stars bless చేసుకోవలసిన విషయమే అనుకుంటూండగా క్రితం సాయంకాలం తెచ్చిన ఆరుచీరల్లో ఒకచీరె మావదినగారు కట్టుకొని నా మంచం ముందరినుంచి వెళుతు "శెలవండి మరిదిగారు: ఎప్పుడేనా ఒక

గార్దముక్కేనా రాస్తుంది ” అని చెప్పి బండెక్కింది. అక్కయ్యగారి బండి కనబడేవరకూ చూచి కళ్ళల్లో కొంచెం నీటితోటి నావైపుతిరిగి చిరునవ్వునవ్వి “ ఇంతమర్యాద చేసినవారు ఆ చేత్తోటి ఒకగజం పట్టువికలగుడ్డ తెస్తేం? ” అంది

---

# దెయ్యాలు.

పి. అప్పల నరసింహం, బి. ఎ., బి. యిడి.

అబ్బో! ఆరేండ్ల క్రిందటి మాట. యేం బి. య్యే చదివేరోజులు. అప్పటికింకా ‘చొప్పలి’ గ్రామఫోనిస్టు కాలేదు. మా ‘దొడ్డన్న’ ఆస్సు పాట పాడుతూ ఉండేవాడు ప్లేటిస్తానంటూ’ అప్పుడే సర్వీస్ కమీషన్ పరీక్షవొచ్చి నట్టు జ్ఞాపకం. మొన్న మాకిష్టిగాడు రాజమండ్రి నుంచి వచ్చేడు. ఏవో ఆకబుర్లూ ఈకబుర్లూ చెపుతూ ఉంటే దెయ్యాలమాట వొచ్చింది. వాడు మొదట్నించీ దెయ్యాలేవిటి డామిట్ నువ్వు సైంటిస్టువికూడా ఎలానమ్మేవాన్నాడు. నేను నా కాలేజీలో చదివేరోజుల్లో ఓ Experience జ్ఞాపకంవొచ్చింది. అది లాచెప్పి కిష్టిగాడితోను నే మొదట్నించీ Atheist నే. ఏవేనా ఉన్నాయంటే కంటికిగాని లేకపోతే Microscopl కిగాని కనపడాలె. లేకపోతే అవిలేనట్టే “అయితే God లేదంటావా’ అన్నాడు మాకిష్టిగాడు.

God తో మనకవసరం లేదన్నా నేను. క్షమించాలి దెయ్యాల్ని వొదిలేసి సందుకు.

మరిమాక్లాసులో నే మామామునవొహాడు చదూతుండేవాడు. వాళ్ల Lodge మా Lodge ఒకే వీధిలోవుంది ఒకరోజున పొద్దున్నే మానింటికెళ్ళాం మొగంకడుక్కుని అల్లం పెసరట్టిచ్చేడు Code language లో ఇవాళ వొదిన కరునం అన్నా అందుకే అల్లంపెసరట్టు లాభం అన్నాడు ఇద్దరం కాఫీతాగేం.

మావాడు లక్ష్మినార్కు తూటా వెలిగించి గుక్కున పొగవొదుల్తూ ఒరేమామా నిన్న రాత్రాలు జరిగేయి చెబుతా వినన్నాడు. నీకు దెయ్యాల్లో Faith వుందా అన్నాడు.

Absolutely no faith అనిగట్టిగా బల్లగుద్ది చెప్పా.

నీకు దెయ్యాన్ని చూపిస్తా అన్నాడు మామ.

లోపలినుంచి చిరిగిపోయినపుస్తకాలు, చొక్కాలూ, పొత్తిపంచలు తీసుకొచ్చి ఇది నిన్న రాత్రినుంచీ ఇప్పటికి జరిగిన Havoc అన్నాడు. డామిట్ ఇది ఎవరుచేసిన పనంటావు అన్నా.

దెయ్యాలురా ఫూల్ అన్నాడు.

నువ్వు దెయ్యంచింపుతుంటే చూసేవా అన్నా.

సరే నీకు చూపిస్తా అన్నాడు.

పెట్టెలో ఉన్న బట్టలమడతలు చింపుతుందా మీదెయ్యం అన్నా.

చింపలేదిప్పటికన్నాడు. ఎదురుండా మేడమీదుంచి ఒహాయన ఏమండీ మీదెయ్యం